



# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

శుక్రవారం | 23 | అక్టోబర్ | 2026 | పేజీలు 9 | www.manamepaper.com


# భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

• రైతులకు సకాలంలో సేవలందించాలి : కలెక్టర్ కుమార్ దీపక్

భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు భూభారతి పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని సమీక్షిస్తూ భూ రికార్డుల ప్రక్షాళనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని సూచించారు.

*-బెల్లంపల్లి, అక్టోబర్ 22, (మనం న్యూస్)*






# ఆయిల్ ఫామ్ సాగుతో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతిఫలాలను పొందవచ్చు

## 2 హెక్టార్ల పరిధిలో ఆయిల్ ఫామ్ సాగు : డైరెక్టర్ కే.వెంకటేశ్వర్లు

**మందమర్రి అక్టోబర్ 22 (మనం న్యూస్) :** ఆయిల్ ఫామ్ సాగుతో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతిఫలాలను అందిస్తుందని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కే. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కే. వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియాలోని ప్రాజెక్టుల పురోగతి, బొగ్గు ఉత్పత్తి, వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఆయన సుదీర్ఘంగా సమీక్షలను నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయానికి విచ్చేసిన డైరెక్టర్ కు జి.యం, ఎన్. రాధాకృష్ణ, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

2

# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

• జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల, అక్టోబర్ 22 (మనం ప్రతినిధి)** వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మిక హక్కులపై ప్రజల్లో అ వగాహన కల్పించాలని జిల్లా కలెక్ట ర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యం ఆవరణలో వెట్టిచా కిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే స్వేచ్ఛారథ ం ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

# పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

## -జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ అక్టోబర్ 22 (మనం బ్యూరో ) :** నిజాం కాలంలో పెత్తందార్ల అన్యాయాలకు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఆర్వో స్వామి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

## భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

( మొదటి పేజీ తరువాయి )

సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తాండూర్ మండల తహసీల్దార్ జ్యోత్స్నతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తాండూర్ మండలంలో భూ రీ-సర్వే పనుల పురోగతి, భూభారతి పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమగ్రంగా చర్చించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిబంధనల ప్రకారం గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తూ రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భూ రీ-సర్వే లక్ష్యాలను సాధించాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు భూ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

( మొదటి పేజీ తరువాయి )



వెట్టిచాకిరీ బాధితులను గుర్తించి, రక్షణ, పునరావాసం, అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, వెట్టిచాకిరీ ఘటనలు ఎదురైతే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇందుకోసం టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 080-69434343 పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి ఆర్. కృష్ణసాగర్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏడీ మైన్స్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి

మంథని అక్టోబర్22 (మనం న్యూస్)పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలోనికమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతి చెందగా, మృతుని కుటుంబ సభ్యులను గురువారం పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సాంబయ్య మృతికి గల కారణాలను ఆయన అడుగు తెలుసుకొని మృతునికుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయిల్ వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతిఫలాలను పొందవచ్చు

( మొదటి పేజీ తరువాయి )

అనంతరం జి.ఎం. కార్యాలయంలో ఏరియాలోని ప్రాజెక్టుల, గనుల ఏజెంట్లతో డైరెక్టర్ గారు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనుల పనితీరు, ఉత్పత్తి లక్ష్యాలు, ప్రస్తుత ప్రణాళికలపై చర్చించి ప్లాన్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తదనంతరం, మందమర్రి ఏరియాలోని మూసివేసిన కేకే-2 గని సమీపంలో గల 2 హెక్టార్ విస్తీర్ణతలో నర్సరీ వెనుక భాగంలో డైరెక్టర్ కే. వెంకటేశ్వర్లు ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, సింగరేణిలోని ఏ ఏరియాలోనూ లేని విధంగా మందమర్రి జి.యం ఆధ్వర్యంలో మంచి నిర్ణయం తీసుకోవడం అభినందనీయ మని జి యం రాధాకృష్ణ ను అభినందించారు. ఈ ఆయిల్ పామ్ మొక్కల జీవితకాలం 30 సంవత్సరాలు ఉంటుంది కాబట్టి, వీటిని సరిగ్గా సంరక్షిస్తే సంస్థకు మంచి రెవెన్యూ వస్తుంది. మందమర్రి ఏరియాను ఆదర్శంగా తీసుకుని మిగతా సింగరేణి ఏరియాల్లో కూడా ఈ ప్లాంటేషన్ ను విస్తరించాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం కేకే ఓసిపి వ్యూ పాయింట్‌ను సందర్శించి, అక్కడ నుంచి క్వారీలోని పని ప్రదేశాలను నేరుగా పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడంతో పాటు రక్షణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశించారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

**తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి**

మందమర్రి పట్టణ ప్రజల తాగునీరు,ఇతర అవసరాల కోసం చెల్లాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పంప్ హౌస్‌ను డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జి.యం రాధాకృష్ణ కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ మూసివేసిన కేకే-1 గనిలోని నీటిని ఈ పంప్ హౌస్‌కు తరలించి, శుద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పంపు హౌస్ ను ఏర్పాటు చేశాం అని తెలిపారు, ఈ సంవత్సరం ప్రపంచంలో ఎల్ నినో పకృతి ప్రభావం వలన ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక వచ్చే సంవత్సరం వరకు మంచినీటి కరువును అధిగమించడానికి సింగరేణి యజమాన్యం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని అన్నారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉండటం వలన కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయి కాబట్టి అందరూ కూడా నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని ఎల్ నినో ప్రభావం కు గురి కాకుండా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన ఏరియా, గ్రామాలను పరిశీలించారు. ఈ పర్యటనలో మందమర్రి ఏరియా ఎస్ ఓ టు జి ఎం, జి.ఎల్. ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ (ఈ ఐయం ) బాలాజీ భగవతి ఝా, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, కేకే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, ఫారెస్ట్ అధికారి నవీన్, డిజిఎం (సివిల్) మదీనా భాష, డిజిఎం (సర్వే) భూక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, వర్క్‌షాప్ ఇన్చార్జి డిజిఎం నరేష్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు, ఇంజనీర్లు మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాషాయ పార్టీలో భగ్గుమన్న వర్గపోరు




**-హైమాస్ట్ లైట్ల నిధుల పంచాయితీ రచ్చరచ్చ!**

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 22 (మనం న్యూస్) : కోరుట్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అంతర్గత రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వర్గానికి మరియు నవీన్ రావు వర్గానికి మధ్య నడుస్తున్న కోల్డ్ వార్ కాస్తా ఇప్పుడు రోడ్డెక్కింది. అభివృద్ధి నిధులు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటులో అవినీతి ఆరోపణలతో ఇరువర్గాలు బహిరంగ విమర్శలకు దిగడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**అసలేం జరిగింది?**

నిధుల కేటాయింపులో లొల్లి

కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలో ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులతో మంజూరైన హైమాస్ట్ లైట్ల ఏర్పాటులో అవినీతి జరిగిందని ఒక వర్గం ఆరోపిస్తోంది.

అదనపు లైట్ల వివాదం : కేటాయించిన 8 హైమాస్ట్ లైట్లకు అదనంగా మరో 3 లైట్లను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు ఓ నాయకుడు పత్రికల్లో ప్రకటన ఇవ్వడం వివాదానికి ప్రధాన కారణమైంది. కాంట్రాక్టర్ల ద్వారా వచ్చిన మిగులు నిధులతోనే ఇదంతా చేస్తున్నారంటూ మరో వర్గం తీవ్ర స్థాయిలో మండిపడుతోంది.

పెయిడ్ బ్యాచ్ రగడ : పార్టీలో అసలైన కార్యకర్తలు ఎవరు? పెయిడ్ బ్యాచ్ సిస్టమ్‌ను నడిపిస్తున్నదెవరు? అంటూ ఇరువర్గాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు గుప్పించుకున్నారు. నవీన్ రావు వర్గీయులు మాట్లాడుతూ.. విజిట్ల కోసం అప్పుడప్పుడు వచ్చి, పార్టీ ఫండింగ్‌ను సొంత ఖాతాల్లో వేసుకుంటూ క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని విమర్శించారు. మరోవైపు, అవసరమైతే ఏ అభివృద్ధి పనుల మీదైనా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తామనే జాతీయ పార్టీలో... నిధుల పంచాయతీలు, అంతర్గత కుమ్ములాటలు పార్టీ పరువును బజారున పడేస్తున్నాయని సాధారణ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పూర్తి వ్యవహారంపై పార్టీ పెద్దలు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

# ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, అక్టోబర్ 22, (మనం న్యూస్) :ఆయుష్ శాఖ పరిధిలో పొరుగు సేవల పద్ధతిన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 4 మెడికల్ ఆఫీసర్, 1 ఫార్మసిస్ట్, 1 సైకోసోషల్ కౌన్సిలర్ (సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు), 1 యోగ ప్రొఫెషనల్, 3 మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతిలో సంబంధిత విద్యార్హతతో పాటు తప్పనిసరి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, ఫార్మసిస్ట్ పోస్టుకు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా-డి అర్హతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలని, సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, యోగ ప్రొఫెషనల్ పోస్టుకు సంబంధిత విభాగంలో నిర్దేశిత విద్యార్హతతో పాటు నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా అర్హత ఉండాలని, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సైకిల్ / మోటార్ సైకిల్ నడపగలగాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం వర్తించే సందర్భంలో, ఇతర అవసరమైన పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అర్హత పరీక్షలో మార్కులు, వెయిటేజీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని, మెరిట్ లిస్ట్ https://www.mancherial.telangana.gov.in వెబ్ సైట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 28వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు అధికారిక నోటిఫికేషన్‌లోని పూర్తి నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్లు, ఎంపిక విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

# మంథని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి

మంథని అక్టోబర్22 (మనం న్యూస్)మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు రాజా గృహాలో కొమురంభీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరంమంథని మాజీఎమ్మెల్యే గుళికోట శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కాగా మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులో మాజీ ఎమ్మెల్సీ,గీట్ల జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంథనిలో మహనీయుల విగ్రహలు పెట్టి మంథని సమాజానికి, వారి చరిత్ర ప్రజలకు తెలిపినారన్నారు. అంతే కాకుండా పుట్ట మధుకర్ ఎంతో గొప్పవారని,మంథని అభివృద్ధి కోసం ఎంతో ప్రతి తపించే వారని,సేవా భావం కలిగిన మంచి మనసున్న మనిషని,రైతుల అభివృద్ధి కోసం, మంథని ప్రాంత అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ నాయకులు కనవేన శ్రీనివాస్,పుప్పాల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మయ్య, జంజెర్ల శేఖర్,పిల్లి సత్తయ్య,పుదారి సాగర్,కొత్త బాలయ్య, పుల్లే కృష్ణ,ఎరుకల మనోహర్,కన్నూరి ఓదెలు,పీక మల్లయ్య,మాచిడి సధి,బడికెలశ్రీనివాస్, మంథని లక్ష్మణ్, ఎస్.కె అసిఫ్,ఇర్ఫన్, ఖాలిల్,తాటి రమేష్,బొడ్డు మహేందర్,ఆడిచర్ల సమ్మన్న,ఎగోలం బన్నీ,ఎరుకల మనోహర్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ఘనంగా కుంరం భీమ్ జయంతి

కాసిపేట, అక్టోబర్ 22(మనంన్యూస్) : కాసిపేట మండలం కొండాపూర్ గ్రామంలో గురువారం ఆదివాసి సంగాల ఆధ్వర్యంలో ఆదివాసి పోరాట యోధులు, ఆదివాసి హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన కుంరం భీమ్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. చౌరస్తా లో వున్న భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి, నాయకులు ఘన నివాళులార్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, జల్ జంగల్ జమీన్ కోసం నైజాం సేనలతో యుద్ధం చేసిన మహా నాయకుడని కొనియాడారు. భీమ్ పోరాట స్పూర్తి తో హక్కుల కోసం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడావి వెంకటేష్, ఆదివాసి సంఘాల నాయకులు మాడావి గంగారామ్, కొడప అనంత రావు,చిలుకయ్య, పార్వతి రావు, వసంత రావు, సురేందర్, నాయకులు, ఆదివాసీ లు పాల్గొన్నారు.



# వైనాల రాజు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మంథని అక్టోబర్22 (మనం న్యూస్) : రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుల ఆదేశాల మేరకు కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తండ్రి మృతి చెందడంతో మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు.రమ- సురేష్ రెడ్డి,మంథని మాజీ బ్లాక్ కాంగ్రెస్, మార్కెట్ కమిటీ చైర్మన్ అధ్యక్షులు అజీమ్ ఖాన్,పెద్దపెల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుముసుకుల సురేందర్ రెడ్డిలు వైనాల రాజు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మృతుని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు.

# రెజ్లింగ్‌లో బంగారు పతకం సాధించిన విద్యార్థినికి సన్మానం



మంథని,అక్టోబర్22 (మనం న్యూస్) మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన బందెల కీర్తి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకంసాధించినందుకు గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. రామగుండంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కీర్తి, ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన పోటీల్లో అర్హత సాధించి,ఈ నెల11నుండి13 వరకు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు పతకం కైవసం చేసుకుంది. అలాగే అదే గ్రామానికి చెందిన బందెల కౌశిక్ ఐఐటీలో సీటు సాధించడంతో గ్రామస్తులు ఇద్దరినీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ జిల్లా అధ్యక్షుడు కొలకాని సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి మేకల సమ్మయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలం మల్లేష్,గ్రామ ఉప సర్పంచ్ బందెల కిష్టయ్య,వార్డు సభ్యులు కొలకాని భూమయ్య,మెడగొని సంతోష్,అయినాల రాజశేఖర్,కొలకాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూముల సంరక్షణపై అవగాహణ

కాసిపేట, అక్టోబర్ 22(మనంన్యూస్)గురువారం కాసిపేట మండలం ముత్యంపల్లి, ధర్మారావుపేట రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సాగు భూముల సంరక్షణ అనే అంశం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహణ కల్పించారు. ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, సహజ వ్యవసాయం, నీటి సంరక్షణ, శాస్త్రీయ సాగు విధానం,తదితర అంశాలను వివరించారు.ఆయా కార్యక్రమాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నరేందర్, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సుకుమారి, ఆత్మ చైర్మన్ ఆర్ సత్తయ్య, మండల వ్యవసయ్యధికారి ప్రభాకర్, సర్పంచ్ సుగుణ, ఎఈఓ లు సాగర్, నాగదీప్తి, ఆయా గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు



చిగురుమామిడి, అక్టోబర్ 22 (మనం న్యూస్):తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పేద ప్రజల ఆరాధ్య నాయకుడు, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చిగురుమామిడి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెసరి రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడిన మహావీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను, సమాజానికి చేసిన సేవలను ఈ తరం ప్రజలకు వివరించారు. ముదిరాజ్ బిడ్డ అయిన పండుగ సాయన్నను గుర్తించి, ఆయన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ముదిరాజ్ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, సర్పంచ్ లు గుళ్ల రజిత రాజు, సన్నీల్ల కవిత వెంకటేష్, అలువాల శంకర్, అల్లెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బడుకోలు దేవేందర్ రెడ్డి, సాంబారి బాబు, సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి, గుళ్ల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్, గట్టు శ్రీనివాస్, జక్కుల బాబు, గందె సంతోష్, గూళ్ల బాలయ్య, మామిడి సంపత్, ఏంద్రా నారాయణ, రెడ్డి మల్లయ్య, చిగురుమామిడి కుల పెద్దమనిషి చెరుకు చిన్నసమయ్య, ఉపాధ్యక్షులు పోగాకుల రమేష్, కార్యదర్శి గూడ సతీష్, నవాబుపేట కుల పెద్దమనిషి గుళ్ళ కనకయ్య, పెసరి మల్లయ్య, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లేల రమేష్, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గట్టు ప్రశాంత్, పూల లచ్చిరెడ్డి, కవ్వంపల్లి సంజీవ్, కాత తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య, ఎనగందుల లక్ష్మణ్, కానవేణి శివకుమార్, తేలు వెంకన్న, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, నాయకులు సిరవేణి సంపత్, దెంచనోజు చంద్రశేఖర్, తిరుపతి రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు బరిగెల సదానందం, చెరుకు రాజయ్య, మల్లం సతీష్, మల్లం అనంతరాములు, బాలయ్య కుమారస్వామి, సదానందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

కాసిపేట, అక్టోబర్ 22(మనంన్యూస్)కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన పొలగాని విజయ్ (17సం)అనే ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్టు పోలీసులు తెలియచేశారు. సక్రమంగా కాలేజీ కి వెళ్లాలని,చదువు పై శ్రద్ధ పెట్టాలని, ఈ నెల 16 న ఇంట్లో పెద్దలు మందలించడం తో, మనస్తాపం తో విజయ్,ఇంట్లో చీర తో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు, ఆసుపత్రికి తరలించగా, కరీంనగర్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న క్రమంలో చనిపోయినట్టు, మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు కాసిపేట ఎస్సై ఆంజనేయులు తెలియచేశారు.

# ఘనంగా కొమురం భీమ్ జయంతి



భీమారం అక్టోబర్ 22(మనం న్యూస్ )మండల కేంద్రములోని,ఆదివాసీ కుల సంఘం ఆధ్వర్యంలో,, గురువారం ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన కొమురం భీం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.జల్ జంగల్ జామిన్ నినాదంతో, నిజాం పై యుద్ధం చేసిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, ఆదివాసీ హక్కుల కోసం అందరం సమిష్టిగా ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, భీమారం ఆదివాసీ కుల సంఘం పెద్దలు జిల్లా ఉపాధ్యక్షులు తైనేని. రవి, మండల అధ్యక్షుడు రొడ్డ. శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు మార్నేని లచ్చన్న, పంచాయతీ పెద్దలు బైర్నేని లచ్చన్న, పల్ల శ్రీనివాస్, బైర్నేని ప్రసాద్,పల్ల శ్రీను,పల్ల. నారాయణ, పల్ల. మహేష్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# శిరిడి సాయి నూతన కమిటీ ఎన్నిక

మంథని అక్టోబర్22 (మనం న్యూస్) : మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నూతన కమిటీని నియమించారు. ఆలయ నూతన కమిటీ అధ్యక్షురాలుగా మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పనకంటి మురళీధర్ రావు,కోశాధికారిగా మహావాది సతీష్ కుమార్,భజన మండలి కన్వీనర్ గా సిద్ధాంత లక్ష్మి శ్రీనివాస్,కో కన్వీనర్ గా పద్మజా పురుషోత్తమరావు, సేవా కన్వీనర్ గా శ్యామల రమేష్, వడ్లకొండ సత్యనారాయణ, ప్రచార కన్వీనర్ గా కడియాల రాజన్న, భువనగిరి రమేష్, ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులుగా సజ్జనపు శ్యాం, సాయిని కృష్ణమూర్తి నియమించినట్లు ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులను శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ,సదన్ అధ్యక్షులు కెవిఎల్ ఎన్ హరిబాబు అభినందించారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తున్న 'శివానంద హాస్పిటల్' ఫైర్ ఎన్ఓసీని రద్దు చేయాలి




కరీంనగర్ రూరల్ అక్టోబర్ 22 (మనం న్యూస్).. కరీంనగర్ నగర పరిధిలోని శివానంద ఉ మెటర్నిటీ హాస్పిటల్లో తెలంగాణ అగ్నిమాపక చట్టం - 1999 మరియు నేషనల్ బిల్డింగ్ కోడ్ (ఎన్బీసీ-2016) ప్రకారం కనీస అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని కరీంనగర్ నగరపాలక సంస్థ 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల - తంగేళ్ల కిరణ్ కుమార్ ఆరోపించారు. ఆసుపత్రి భవనాన్ని తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, నిబంధనలు పాటించే వరకు ఫైర్ ఎన్ఓసీ (ఖీఅతీవ చీూజ) నిలిపివేసి రద్దు చేయాలని కోరుతూ గురువారం రోజున ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు లేఖను అందజేశారు. దీనిపై స్పందించిన ఫైర్ ఆఫీసర్ వెంటనే విచారణ చేపట్టి ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అత్యంత సున్నితమైన గర్భవతులు, బాలింతలు, పసిపిల్లల వార్డులు మరియు అత్యవసర చికిత్స పొందే రోగులు ఉండే ఈ ఆసుపత్రిలో ప్రమాదం సంభవిస్తే సురక్షితంగా బయటకు తరలించేందుకు సరిపడా ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ , ర్యాంప్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు.

1999 (సెక్షన్ 13): ఆసుపత్రులు తప్పనిసరిగా పొందాల్సిన 'ఫైర్ సేఫ్టీ ఎన్ఓసీ' పొందకపోవడం మరియు అమర్చిన పరికరాలు సరిగ్గా పనిచేయకపోవడం లేదని అన్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ ఉల్లంఘనలు:

'గ్రూప్ సి' ఇన్స్టిట్యూషనల్ బిల్డింగ్ నిబంధనల ప్రకారం ఉండాల్సిన 2 వెడల్పాటి అత్యవసర మెట్ల మార్గాలు లేకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు.ఆటోమేటిక్ స్ప్రింక్లర్ వ్యవస్థ, స్మోక్ డిటెక్టర్లు, ఫైర్ అలారాలు సరిగ్గా లేకపోవడం. తగినంత నీటి నిల్వ కలిగిన వాటర్ ట్యాంకులు, హైడ్రెంట్ పంపులు మరియు భవనం చుట్టూ అగ్నిమాపక వాహనాలు తిరిగేందుకు అవసరమైన 'సెట్బ్యాక్ స్థలం' లేకపోవడం.

గతంలో దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రులలో జరిగిన అగ్నిప్రమాదాల్లో అనేకమంది పసిపిల్లలు, రోగులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను గుర్తు చేస్తూ... అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపకుండా ఎన్ఓసీ ఇస్తే భవిష్యత్తులో ఘోర ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరించారు.అధికారుల బృందంతో శివానంద ఉ మెటర్నిటీ హాస్పిటల్లో తక్షణ సమగ్ర ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలి డిమాండ్ చేశారు.అన్ని ప్రమాణాలు అమర్చే వరకు ఆసుపత్రి ఫైర్ ఎన్ఓసీని రద్దు చేయాలని అన్నారు.రోగుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న యాజమాన్యంపై తెలంగాణ అగ్నిమాపక చట్టం సెక్షన్ 25 ఉ 26 ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,

# హుస్నాబాద్ రైతులకు దసరా కానుక

**ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద కాలువకు రూ.251.951 కోట్లు మంజూరు**

**సిసి లైనింగ్ టెండర్లకు అనుమతిపై చిగురుమామిడిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు**



చిగురుమామిడి, అక్టోబర్ 22 (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగానికి దసరా కానుకగా ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద కాలువ పనుల కోసం రూ.251.951 కోట్లు మంజూరు కావడం పట్ల రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదల కావడం పట్ల గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ లు మాట్లాడుతూ... హుస్నాబాద్ నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నమైన ఇందిరమ్మ వరద కాలువకు మహర్దశ పట్టిందని, ఇది రైతాంగానికి నిజమైన దసరా పండుగ కానుక అని ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనుల కోసం రూ.211.172 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించడం, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా ప్రధాన కాలువల్లో సిసి లైనింగ్ మరియు అదనపు నిర్మాణాల పనుల కోసం మరో రూ.40.771 కోట్లతో టెండర్లకు అనుమతి రావడం హుస్నాబాద్ నియోజకవర్గ వ్యవసాయ రంగానికి ఒక కీలక ముందడుగు, చారిత్రాత్మక ఘట్టం అని కొనియాడారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన వరద కాలువ పనులకు మా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఇంత భారీ నిధులు రావడం పట్ల రైతులంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, ఈ నిధుల మంజూరుతో కాలువ చివరి ఆయకట్టు వరకు ఉన్న ప్రతి ఎకరాకు సకాలంలో సాగునీరు అంది, రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తుందని, దీనికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ రైతుల తరఫున, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్ గౌడ్, డీసీసీ కార్యదర్శులు బదుకొలు దేవేందర్ రెడ్డి, సాంబారి బాబు, సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్, అలువాల శంకర్, గూళ్ల రజిత రాజు, గోగురి లక్ష్మీ మురారి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, శ్రీరామోజు రాజకుమార్, ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పూల లచ్చిరెడ్డి, సిరవేణి సంపత్, కాత తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు




శంకరపట్నం అక్టోబర్ 22 (మనం న్యూస్) : తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న యువతకు ఆదర్శమని ఆయన జయంతి వేడుకలకు హాజరైన వక్తలు సాయన్న సేవలను పోరాట పటిమను కొనియాడారు, శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ పోలవేణి బిక్షపతి ఆధ్వర్యంలో ముదిరాజ్ బిడ్డ తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండగ సాయన్న పోరాట పటిమ, నేటి తరం యువతకు పూర్తి దాయకమని సాయన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొయ్యడ పరుశరాములు యాదవ్, సర్పంచులు గోదారి రాజేంద్రప్రసాద్, పూదరి రాజు, నేదురు పవన్ కుమార్, కరీంనగర్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, కేశవపట్నం ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి, బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దండు కొమురయ్య, మొరె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోత్కూరు సమ్మయ్య మాజీ ఎంపీటీసీ బొంగోని తిరుపతి గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు కులస్తులు, గూలరాజు, పల్లె స్వరూప, తిరుపతి, సంపత్, రమేష్, ప్రభాకర్, కోటేశ్వర్, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి



మేడిపల్లి, భీమారం అక్టోబర్ 22 (మనం న్యూస్): మేడిపల్లి ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మేడిపల్లి, భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎదలాపూర్ దయాకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, జన్మదిన వేడుకల్లో కేకులు కట్ చేయడం, శాలువాలతో సన్మానించడం వంటి కార్యక్రమాలకు భిన్నంగా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎదలాపూర్ దయాకర్ మాట్లాడుతూ, ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ వృత్తిపరంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు అంజయ్య, ప్రవీణ్, అనిల్, ప్రేమ్, ప్రకాష్, చిరంజీవి, గంగ నరసయ్య, రహీం తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన కొమరం భీం

మంథని అక్టోబర్22 (మనం న్యూస్) దేశంలో ఉన్న ఆదివాసుల హక్కుల కోసం వారి స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎదిరించి ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి కొమరం భీమ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ ఎంపిపి కొండ శంకర్, లు మాట్లాడుతూ నిజాం పాలనలో ఆదివాసులు పశువులను అడవులలో మేపితే వాటిపైన పన్ను విధించడాన్ని ఆదివాసులందరినీ ఒకదానిపై తీసుకువచ్చి వాళ్ళు ఏదైతే ఆసిఫాబాద్ పరిసరాల్లో జోడేగా గుట్టను కేంద్రంగా చేసుకొని నిజాం సైనికుల పైన కెరీల్ల దాడిని చేసి ఆదివాసుల హక్కుల కోసం వారు స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్మరించుకుంటూ, వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామసర్పంచ్లు, ఉప సర్పంచ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఖేతి బచావో అభియాన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్

జమ్మికుంట అక్టోబర్ 22 (మనం న్యూస్):ఖేతి బచావో అభియాన్ శిక్షణ కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతు వేదికలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఖేతి బచావో అభియాన్ శిక్షణ మరియు కపాస్ కాంతి యాప్ ద్వారా పత్తి కొనుగోలు కార్యక్రమాలను ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర స్థాయి సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించగా ఇట్టి కార్యక్రమాన్ని ఆబాది జమ్మికుంట రైతువేదిక లో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. పూర్వ కాలంలో వర్షాభావ పరిస్థితులు ఎదురైన సందర్భంలో కరువులు ఏర్పడి సరిపడ ఆహారం దొరక్క ఇక్కట్లు పడ్డ తరుణంలో ఎమ్మెస్ స్వామినాథన్ భారత దేశంలో అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలను అందిస్తూ, రసాయన ఎరువుల వాడకం ద్వారా హరిత విప్లవం ఫలాలను మనకు అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు భారత దేశం ఆహార ధాన్యాలను పండించడంలో స్వయం సమృద్ధి సాధించినందున రసాయన ఎరువుల వాడకాన్ని క్రమేపీ తగ్గిస్తూ, సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటిస్తూ ఆరోగ్యకరమైన పంట దిగుబడులను పొందాలని సూచించారు. ప్రస్తుత ఎన్నినో పరిస్థితులలో హైడల్ పవర్ ఉత్పత్తి పూర్తి స్థాయిలో తగ్గినందున రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి పంటను సాధ్యమైనంత వరకు తగ్గించాలని కోరారు. నీటి వసతి ఉన్న రైతులు వీలైనంత వరకు పెసర, మినుము, కుసుమ, నువ్వులు, పొద్దుతిరుగుడు, మంచి శనగ, బుడ్డ శనగ, మొక్క జొన్న పంటలను ఎక్కువ విస్తీరంలో సాగు చేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ సూచనలు రైతులు ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు. పెసర, మినుము, కుసుమ, మొక్క జొన్న, మంచి శనగ, పొద్దు తిరుగుడు, వేరు శనగ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతు రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు ఇట్టి విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ మాట్లాడుతూ... పంట దిగుబడుల కొనుగోలులో మార్కెటింగ్ శాఖ రైతులకు అందుబాటులో ఉండి ఎంఎస్పి కొనుగోలు కొరకు సన్నధంగా ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఓపెన్ మార్కెట్ లో పత్తి ధర ఎం ఎస్ పి కన్న ఎక్కువ ఉందని రేట్ తగ్గిన సందర్భంలో సిసిఐ వారికి అమ్మవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భూమి ఆరోగ్యం మనిషి ఆరోగ్యం లాగే చాలా ప్రధానమైనదని, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు కొరకు రైతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట అమ్మకాల కొరకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని, రైతులు తక్కువ ధరకు తమ దిగుబడులను అమ్ముకుండా, నాణ్యమైన దిగుబడులను వ్యవసాయ మార్కెట్లో ఎంఎస్పి ధరకు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత, వ్యవసాయ మార్కెట్ కమిటీ సీనియర్ సెక్రటరీ మల్లేష్, మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, సెక్రటరీ రాజా, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, సాయి కుమార్, అచ్యుత్, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో కొమురం భీమ్, పండుగ సాయన్న జయంతి వేడుకలు

**-మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి, అక్టోబర్ 22, (మనం న్యూస్ ) : తెలంగాణ భవన్‌లో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమురం భీమ్, ప్రజల కోసం పోరాటం సాగించిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని, ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్, పండుగ సాయన్న ముదిరాజ్ చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం కొమురం భీమ్ సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అదేవిధంగా పండుగ సాయన్న ముదిరాజ్ ప్రజల కోసం చేసిన పోరాటాలు, ఆయన ధైర్యసాహసాలు సమాజానికి ఆదర్శమని గుర్తుచేశారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన మహనీయుల ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి వేడుకలు వారి చరిత్రను స్మరించుకోవడంతో పాటు, వారు ఆశించిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలనే బాధ్యతను గుర్తు చేస్తాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కొమురం భీమ్, పండుగ సాయన్న ముదిరాజ్‌లకు ఘనంగా నివాళులర్పించారు.



## 174వ తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి



మందమర్రి, అక్టోబర్ 22 : (మనం న్యూస్ ) తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతిని పురస్కరించుకుని మందమర్రి ముదిరాజ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కులపెద్దల సమక్షంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ సేవలను స్మరించుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పట్టణ కమిటీ అధ్యక్షులు నెల్లి రాజలింగు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షులు నెల్లి రాజలింగు మాట్లాడుతూ ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలో ప్రజా వీరుడిగా, పేదల పక్షాన నిలిచి పోరాట యోధుడిగా గుర్తింపు పొందాడశీన్నారు . 19వ శతాబ్దంలో నిజాం పాలన కొనసాగుతున్న కాలంలో దొరలు, భూస్వాములు, పెత్తందారుల ఆధిపత్యం, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా ఆయన జానపద చరిత్రలో ప్రసిద్ధిగాంచాడన్నారు వేడుకలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, ఆయన చూపిన ధైర్యం, సేవాభావం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను ఆచరణలో పెట్టేందుకు స్ఫూర్తినివ్వాలని కమిటీ అధ్యక్షులు రాజలింగు ఆకాంక్షించారు. యువత ఆయన జీవిత చరిత్రను తెలుసుకుని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ముదిరాజ్ పట్టణ కమిటీ అధ్యక్షుడు నెల్లి రాజలింగు, ప్రధాన కార్యదర్శి కట్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గనవీన స్వామి, అనవేన శంకర్, మస్కం సతీష్, పిడుగు రాజేందర్, పాతరవేన కుమార్, కందుల ఓదెలు, తొగరి కుమార్, పాలు సంపత్, కుమ్మం రాజేందర్, ఈరోవేన మల్లేష్, పాలు కుమారస్వామి, పల్లె మెంగిళా, నూకపోతుల శ్రీనివాస్, కలవేన విశ్వనాథ్, రెడ్డి సతీష్, చిలుక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి

జమ్మికుంట, అక్టోబర్ 22 (మనం న్యూస్): ముదిరాజ్ ముద్దుబిడ్డ మహావీరుడు పండుగ సాయన్న 174వ జయంతిని జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాట్లాడుతూ... ముదిరాజ్ బిడ్డ అయిన పండుగ సాయన్న ఈ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని బీసీ కుల సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. అలాగే పరివర్తన వేదిక కన్వీనర్ మారేపల్లి బిక్షపతి మాట్లాడుతూ... మహనీయుల జీవిత చరిత్రను వారి ఆశయాలను బహుజన నాయకులు అందరు కూడా పాటించి వారి అడుగుజాడల్లో నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దెబ్బట రవీందర్ మాట్లాడుతూ... బీసీ హక్కుల సాధన కొరకు బీసీలందరూ ఐక్యమత్యంగా ఉద్యమించి చట్టసభలలో రిజర్వేషన్ సాధించుట కొరకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాదేద్దుల కుమారస్వామి, అందె కుమార్ మరియు బీసీ ఎస్సీ సంఘాల నాయకులు శ్రీకాంత్, చందు, అవినాష్, పింగళి శ్రీనివాస్, సుధాకర్, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఏది

## -పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన లక్ష్మణ్

కోరుట్ల సెప్టెంబర్ 22 (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు లేదని తీవ్ర మనోవేదనతో మున్సిపల్ 6వ వార్డు లోని మ్యాదరి లక్ష్మణ్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. గౌరవనీయులైన కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నర్సింగ్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు కు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కు పత్రిక ద్వారా మ్యాదరి లక్ష్మణ్ అనే నేను ఏకిన్ పూర్ గ్రామం మున్సిపల్ లో విలీనమైన మొదటిసారిగా కోరుట్ల ఆరో వార్డులో ఎస్సీ మహిళా రిజర్వుడు అయింది అప్పుడు మేము మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఆ టైంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు, కాంగ్రెస్ పార్టీ సింబల్ మీద పోటీ చేయడానికి కూడా చాలామంది సుముఖత వ్యక్తం చేశారు. మాకు కావాల్సిన నా మిత్రులు శ్రేయోభిలాషులు ప్రజలు, యువకులు చాలామంది సహకారంతో మేము అతి తక్కువ ఓట్లతో ఓడిపోయినప్పటికీ ప్రజల అభిమానాన్ని చూరగొన్నాం. అయినా గాని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ ఏది ఆదేశిస్తే ఆ కార్యక్రమాలకు వెళ్లడం జన సమీకరణ చేయడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎలక్షన్లో నర్సింగ్ నిల్చున్నప్పుడు పార్టీ కోసం నిరంతరం పనిచేయడం పార్టీని నమ్ముకున్న మేము చాలా ఆర్థికంగా రాజకీయంగా వెనుక పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీని ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదు కానీ ఎంపీ ఎలక్షన్లో పని చేశామన్నారు. కానీ యాకిన్ పూర్ సహకార సంఘం ఎలక్షన్ లో రెండు డైరెక్టర్లు గెలిపించడం జరిగిందని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడ్డ కాంగ్రెస్ నాలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు అనేకమందికి చాలా అన్యాయం జరుగుతుంది నర్సింగ్ అన్న ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చున్నప్పుడు



కోరుట్ల పట్టణంలోని 33 వార్డులో ఎక్కడ లీడ్ రాలేదు కోరుట్ల పట్టణం లో ఆరో వార్డులో యాకిన్ పూర్ 6 లో 50 ఓట్ల ఆధిక్యం తీసుకురావడం జరిగిందని, ఈ మధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో దగ్గరుండి ఓట్లు వేయించడం జరిగిందని, అయినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగా సరైన న్యాయం జరగడం లేదు ఆరో వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ మహిళ అభ్యర్థిగా నిల్చుండి అన్ని డబ్బులు పోగొట్టుకొని కూడా పార్టీ కోసం మేము నిస్వార్థంగా పనిచేశాను ఇప్పుడు మా దగ్గర డబ్బులు లేవు కార్లు లేవు పార్టీ అవలంబిస్తున్న సమీకరణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఇంతకాలం నాకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా అభిమానులకు ప్రజలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# పెగడపల్లిలో వృద్ధురాలు మృతి

కాల్వ శ్రీరాంపూర్, అక్టోబర్ 17 (మనం న్యూస్):కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన విషాదం నింపింది. ఎస్ఐ గట్ల సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన అట్టమల్ల వెంకటమ్మ (వృద్ధురాలు) గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కుమారుడు, రెండేళ్ల క్రితం భర్త వీరయ్య మృతి చెందడంతో అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 22 (మనం న్యూస్):దసరా తర్వాత బతుకమ్మ నిమజ్జనం:లి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దసరాకు ఒక్కరోజు ముందు నిమజ్జనం జరిగితే, మన కోరుట్ల మరియు మెట్‌పల్లి గ్రామీణ ప్రాంతంలో మాత్రం దసరా తర్వాత బతుకమ్మ నిమజ్జనం నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత.

చారిత్రక నేపథ్యం : బండలింగాపూర్ సంస్థానాన్ని పాలించిన రాజా అనంత కిషన్ రావు, వేములవాడకు చెందిన రాశి సత్యమ్మల వివాహం తర్వాత ఈ ఆనవాయితీ ఏర్పడింది.

ఆడపడుచుల సంబరాలు: దసరాకు ముందు అమ్మవారి ఇంటివద్ద, దసరా తర్వాత అత్తగారి ఇంటివద్ద ఒకే సంవత్సరంలో రెండుసార్లు బతుకమ్మ పండగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ ప్రాంత ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి

## -జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల, అక్టోబర్ 22 (మనం ప్రతినిధి) : సిరిసిల్ల జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు 100 శాతం రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు...వ్యవసాయం, విద్య, గృహ నిర్మాణం, స్వయం ఉపాధి, మహిళా సంఘాలకు రుణాల పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు అందించాలని, మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. బ్యాంకర్లు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రాజీవ్ కుమార్, ఆర్‌బీఐ, నాబార్డ్ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జనగణన వివరాలు పక్కాగా సేకరించాలి

సిరిసిల్ల, అక్టోబర్ 22 (మనం ప్రతినిధి) : జనగణన--2027 రెండో దశలో భాగంగా జనాభా వివరాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛార్జ్ ఆఫీసర్లు, అదనపు ఛార్జ్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎన్యూమరేటర్ల నియామకం పూర్తి చేయాలని, హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల ఆధునీకరణ చేపట్టాలని సూచించారు. 800 మందికి పైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో కొత్త ఎన్యూమరేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని తెలిపారు.జనగణనలో ప్రతి కుటుంబానికి సంబంధించిన 40 ప్రశ్నల వివరాలను మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనగణన అధికారి సంపత్ కుమార్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 22 (మనం న్యూస్) : కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న పండుగ సాయన్న ముదిరాజ్ గారి 174వ జయంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అన్యాయంపై తిరగబడి, నిరుపేదల పక్షాన నిలబడ్డ బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పాలకుల దోపిడీని ఎదిరించి, పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం, బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన సాయన్న గారి పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. వారి పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శనీయమని ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చేసిన సేవలను, పేద ప్రజల కోసం సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా బింగి వేణు



మల్యాల, అక్టోబర్ 22,( మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ప్రకటించారు. ఈ కార్యవర్గంలో మల్యాల మండలానికి చెందిన బింగి వేణును జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా బింగి వేణు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం గారికి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తానని తెలిపారు. తనకు అండగా నిలిచిన మల్యాల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# భూపతిపూర్‌లో వరుస దొంగతనాలు

రాయికల్, అక్టోబర్ 22 (మనం న్యూస్) : రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో వరుస దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు దొంగతనాలు జరగడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం గ్రామానికి చెందిన సిలివేరి సతీష్ కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లికి వెళ్లారు. రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, ఇంట్లో ఉన్న రెండు బంగారు ఉంగరాలు, రూ.6 వేల నగదు, 20 తులాల వెండిని దొంగిలించినట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలో వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వెనుగుమట్ల గ్రామంలో వివాహిత ఉరి వేసుకొని మృతి

గొల్లపల్లి అక్టోబర్ 22(మనం న్యూస్) : గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన సబ్బనేవేని మానస అలియాస్ కేతనవేని గాయత్రి (28) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన తిరుపతితో వివాహం జరిగింది. వివాహం అనంతరం భార్యాభర్తలు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామమైన వెనుగుమట్లకు వచ్చినారు. అయితే మృతురాలికి గత మూడు సంవత్సరాల నుండి మానసిక ఆరోగ్యం బాగా లేనందున హైదరాబాద్ మరియు ముంబై హాస్పిటల్లో చూపించి వైద్యం అందిస్తున్నారు. అయినప్పటికీ ఆరోగ్యం సహకరించక మానసిక స్థితి బాగా లేనందున ఈరోజు గురువారం మధ్యాహ్నం సుమారు 2:40 గంటల సమయంలో మానస అలియాస్ గాయత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని మృతి చెందిన ది. మృతురాలి తండ్రి సబ్బనేవేని లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు.

# నిజాం పోలీసులపై తిరుగుబాటు ఉద్యమం చేసిన కొమురం భీం



కోరుట్ల అక్టోబర్ 22 (మనం న్యూస్) : 20, ఏళ్ల ఆదివాసి యువకుడు నిజాం పోలీసులపై తిరుగుబాటు ఉద్యమం చేసిన ఆదివాసి పోరాట యోధుడు కుమ్రం భీమ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలో ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుమరం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాల రాష్ట్ర నాయకులు చెట్టు పెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు విముక్తి లభించాలని ఆ కాలంలో ఒక 20, ఏళ్ల ఆదివాసి యువకుడు నిజాం పోలీస్ లపై తిరుగుబాటు ఉద్యమం చేయడం గొప్ప విషయం అని ఈ సందర్భంగా కొనియాడారు. ఆదివాసి పోరాటయోధుడు కొమరం భీం సాగించిన విరోచిత పోరాట తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే అడవుల్లో ఉండే ఆదివాసులకు “జల్ జంగల్ జమీన్” పై అధికారం మాదేనని ఆదివాసి గోల్డ్ తెగకు చెందిన కుమ్రం భీమ్ నినాదించిన తీరు అద్భుతం అని తెలిపారు. అలాగే భీమ్ నిజంగా గొప్ప తిరుగుబాటు నాయకుడని తెలంగాణ మలిదశ ఉద్యమ కాలం నుండి ఇప్పటిదాకా చాలామంది మేధావులు రచయితలు ఆయన గురించి గొప్పగా రాయడం విశేషమని జయంతి సందర్భంగా గుర్తు చేశారు. ఆయన ఆదివాసీల స్వయం పాలన ఉద్యమానికి పితామహుడే కాక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత కూడా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆసిఫాబాద్, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, జిల్లాగా మార్చడాన్ని కూడా మనం గమనించవచ్చని తెలిపారు. ఆదివాసీలలో ఎక్కువగా జయంతి వర్ధంతి కార్యక్రమాలు జరపడానికి ఇష్టపడరు, కానీ “కుమ్రం భీమ్” వంటి మహాయోధుల విషయంలో నిర్వహించడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆయన గొప్ప పోరాటయోధుడు కాబట్టి చాలామంది నేడు జయంతి వర్ధంతి ఉత్సవాలను సైతం జరపడానికి ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లెందుల రమేష్, తరి స్వామి, బర్ల గంగారం, రాజు, మొండయ్య, డాక్టర్. సెమి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు




పెద్దపల్లి, అక్టోబర్ - 22: మనం న్యూస్ : పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నిజాం పాలన కాలంలో ప్రజలను దోపిడీ చేస్తున్న దొరలు, దేశ్మ-ుఖ్‌లు, అధికారులు, సంపన్నులకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలిచి, సంపన్నుల వద్ద ఉన్న ఆస్తులను పేదలకు పంచిపెట్టినందుకు ఆయన తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి నిజాం పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించారని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు ప్రయత్నించారని వివరించారు. ఆధిపత్య శక్తులైన దేశ్‌ముఖ్‌లు, కరణాలు, పటేళ్లు, భూస్వాముల కుట్రల కారణంగా పండుగ సాయన్న నిజాం ప్రభుత్వ హయాంలో హత్యకు గురయ్యారని ఆయన చరిత్రను స్మరించుకున్నారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. పండుగ సాయన్న వీరోచిత పోరాట గాథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి జానపద గాయకులు 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు.

ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ డిఓ రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధికి కొత్త బాట

## సంక్షేమం నుంచి పర్యాటకం వరకు...

## రాజన్న సిరిసిల్ల జిల్లాపై కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ముద్ర.

## విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, ఇందిరమ్మ ఇళ్లు, ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

**సిరిసిల్ల, అక్టోబర్ 22 (మనం ప్రతినిధి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాలనలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించడం నుంచి విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, పర్యాటక రంగాల అభివృద్ధి వరకు పలు అంశాలపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నారు. జిల్లా కలెక్టర్‌గా 2025 అక్టోబర్ 23న బాధ్యతలు స్వీకరించిన ఆమె.. నేటితో ఏడాది పాలనలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.

**ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కలకు భరోసా.**

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. లబ్ధిదారులకు విడతల వారీగా ఆర్థిక సహాయం అందేలా, నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ లబ్ధిదారులకు అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఏడాది కాలంలో 3 వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూ-ర్తయ్యేలా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమంలో కీలక ముందడుగు.

**ప్రభుత్వ విద్యకు బలోపేతం.. విద్యార్థులకు ప్రోత్సాహం.**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆకస్మిక తనిఖీల ద్వారా బోధన, విద్యార్థుల హాజరు, భోజన నాణ్యతను పరిశీలిస్తున్నారు. బాలికల వసతి గృహాల్లో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఫ్రీజర్లు, ఇన్సినిరేటర్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంతోపాటు భవనాలు, మరుగుదొడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తులో స్థిరపడేలా ప్రోత్సహిస్తున్నారు.

**అంగన్వాడీల బలోపేతం.. పోషకాహారానికి ప్రాధాన్యం.**

జిల్లాలోని 586 అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న '10 నిమిషాలు' ప్రత్యేక కార్యక్రమం ద్వారా పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న 48 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించారు. మరో 10 భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. అంగన్వాడీల్లో తాగునీరు, విద్యుత్, పోషణ వాటికలు, ఆట వస్తువుల కల్పనపైనా దృష్టి సారించారు.

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు.**

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, కమ్యూనిటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ వైద్య సేవల నాణ్యతను పరిశీలిస్తున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల పంపిణీ, గర్భిణుల ఆరోగ్య పరీక్షలపై సమీక్షిస్తున్నారు. 2025 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ వైద్య సంస్థల్లో 3,344 ప్రసవాలు జరిగాయి. గర్భిణుల నమోదు లక్ష్యంలో 95 శాతం సాధించగా, గర్భిణులు, చిన్నారులకు టీకాల పంపిణీ 100 శాతం పూర్తయినట్లు నివేదికలో పేర్కొన్నారు. 421 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు అందించడంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

**రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన.**

ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల పరిరక్షణ నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా కలెక్టర్ కార్యాచరణ చేపట్టారు. గ్రామసభలు, రైతు వేదికల ద్వారా పప్పుదినుసులు, కూరగాయలు, ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ దిగుబడి, ఆదాయ వివరాలను తెలుసుకుంటున్నారు. జిల్లాలో కొత్తగా 700 ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సాహం అందించారు.



**వేములవాడ ఆలయ అభివృద్ధికి వేగం.**

దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్నారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణం, 80 అడుగుల రహదారి పనుల పురోగతిపై సమీక్షిస్తున్నారు. మహాశివరాత్రి జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు.

**పర్యాటకం.. సిరిసిల్ల వస్త్ర వైభవానికి గుర్తింపు.**

వేములవాడ గుడి చెరువు బండ్ పార్కు సుందరీకరణ, 40 అడుగుల శివుడి విగ్రహం, సప్తమాతృక విగ్రహాల ఏర్పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయి. నాంపల్లి గుట్టపై భారత వైమానిక దళానికి చెందిన విమానాన్ని ఏర్పాటు చేయడం ద్వారా యువతలో దేశ రక్షణ రంగంపై అవగాహన పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వైభవాన్ని చాటేలా రగుడు జంక్షన్ వద్ద ప్రత్యేక విగ్రహాలు ఏర్పాటు చేయడం కూడా పర్యాటక అభివృద్ధిలో భాగంగా నిలుస్తోంది.

**మహిళా సాధికారత.. మౌలిక వసతులకు ప్రాధాన్యం**

జిల్లా కేంద్రంలో రూ.5 కోట్లతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 167 వీఓ భవనాల నిర్మాణ పనులు చేపట్టగా, ఇప్పటివరకు 21 భవనాలు పూర్తయ్యాయి. మహిళా సంఘాలకు మెరుగైన వసతులు కల్పించడంతోపాటు, ఉపాధి అవకాశాలను బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

**ఉపాధి హామీ పనుల్లో ముందంజ.**

గ్రామాల్లో ఉపాధి కల్పనతోపాటు శాశ్వత ఆస్తుల నిర్మాణం, ప్రకృతి వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో పనుల గుర్తింపు, కూలీలకు ఉపాధి కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఉపాధి హామీ పనుల అమలులో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలిచినట్లు అధికారిక నివేదిక వెల్లడిస్తోంది.

**ఎన్నికల నిర్వహణలోనూ గుర్తింపు.**

ఎన్నికల నిర్వహణలో సమర్థతకు గాను గరిమ అగ్రవాల్ ఉత్తమ ఎన్నికల నిర్వహణ అవార్డుకు ఎంపికయ్యారు. గతంలో దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేసిన సమయంలో చూపిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడంలోనూ అధికారుల సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చారు.

**వైద్య సేవలు, వృద్ధుల సంక్షేమం, భద్రతపై నిఘా.**



మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో తాగునీరు, సోలార్ విద్యుత్ సదుపాయాలు కల్పించడంతోపాటు పండుగల సమయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖలతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రమాదకర ప్రాంతాల్లో మరమ్మతులు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు సూచనలు చేస్తున్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

**ధాన్యం నిల్వకు గోదాములు.**

రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సమస్యను పరిష్కరించే దిశగా కొత్త గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. మారుపాకలో 15 వేల మెట్రిక్ టన్నుల సామ-ర్థ్యంతో గోదాము నిర్మాణానికి స్థల పరిశీలన చేయగా, రుద్రంగి, ఇల్లంతకుంట మండలాల్లోనూ గోదాముల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.

**అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..**

జిల్లా కలెక్టర్‌గా ఏడాది కాలంలో విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, పర్యాటకం, మహిళా సాధికారత, మౌలిక వసతులు, ఎన్నికల నిర్వహణ వంటి విభిన్న రంగాలపై గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, అధికారులతో సమీక్షలు, ప్రజా సమస్యల పరిష్కారంపై పర్యవేక్షణ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ప్రయత్నిస్తున్నారు. చేపట్టిన పనులు పూర్తిస్థాయిలో ఫలితాలివ్వడం, ప్రజలకు మెరుగైన సేవలు అందడం, అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత కొనసాగడం రానున్న రోజుల్లో జిల్లాకు మరింత ప్రయోజనం చేకూర్చనున్నాయి.ప్రజా సంక్షేమం.. సమగ్ర అభివృద్ధి.. ప్రజలకు మెరుగైన సేవలు --- ఈ లక్ష్యాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిపాలన ముందుకు సాగుతోంది.






